క్లుప్తంగా

పైపులైన్ పనులు పరిశీలన

కారేపల్లి: కారేపల్లి భారత్‌నగర్ కాలనీలో తాగునీటి ఎద్దడిని నివారించేందుకు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆదేశాలతో పైపులైన్లు ఏర్పాటు చేస్తుండగా డీఎల్‌పీఓ రాంబాబు గురువారం పరిశీలించారు. పనులు త్వరగా పూర్తిచేసి మిషన్ భగీరథ ద్వారా నీరు సరఫరా చేస్తామని తెలిపారు. అలాగే, వీధిలైట్లు, డ్రెయినేజీల సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. ఎంపీడీఓ సురేందర్‌కుమార్, ఎంపీఓ రవిప్రసాద్, కాంగ్రెస్ నాయకుడు టోనీవీరప్రతాప్ పాల్గొన్నారు.

మానసిక ఆరోగ్యంపై అవగాహన

ఏన్కూరు: మండలంలోని బురద రాఘవాపురంలో గురువారం ఏన్కూరు పీహెచ్‌సీ వారి ఆధ్వర్యంలో మానసిక ఆరోగ్యంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ బి.రాములు మాట్లాడుతూ.. ఒత్తిడి లేని జీవితం రోగాలు లేని ఆరోగ్యం గురించి వివరించారు. ఈ సందర్భంగా టోల్‌ఫ్రీ నంబర్ టెలీ మనాస్ 14416 గురించి వివరించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆడపిల్లలకు బతుకునిద్దాం..

కొణిజర్ల: ఆడపిల్లలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వారికి బతుకునిచ్చి నూతన సమాజ నిర్మాణానికి కృషి చేద్దామని ఐద్వా ఖమ్మం జిల్లా అధ్యక్షురాలు మేరుగు రమణ అన్నారు. ఐద్వా ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని తనికెళ్లలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. మహిళలను కాపాడటంలో, హింసను అరికట్టడంతో ప్రభుత్వాలకు చిత్త శుద్ధి లేదన్నారు. కార్యక్రమంలో ఐద్వా నాయకులు పద్మ తిలకం, తాళ్లపల్లి విజయ, మంగ, సత్యవతి, లక్ష్మి, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

కోలాటం కర్రలు పంపిణీ

తల్లాడ: మండలంలోని పలుగ్రామాలకు చెందిన మహిళలకు కోలాటం కర్రలను పంపిణీ చేశారు. గురువారం మల్లారం, గొల్లగూడెం గ్రామాల్లోని సుమారు 1600 మంది మహిళలకు బతుకమ్మ ఆడేందుకు లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు బెల్లంకొండ ఆంజనేయులు 3300 కోలాట కర్రను పంపిణీ చేశారు.

టీఎన్జీవోస్ కార్యవర్గం ఎన్నిక



నూతన కార్యవర్గంతో నాయకులు

కారేపల్లి: కామేపల్లి, సింగరేణి, రఘునాథపాలెం మండలాల టీఎన్జీవోస్ యూనిట్ నూతన కమిటీ ఎన్నిక గురువారం కారేపల్లిలో నిర్వహించగా ఏకగ్రీవమైంది. అధ్యక్షుడిగా మెట్టు వీరయ్య, ప్రధాన కార్యదర్శిగా జాబిశెట్టి శ్రీనివాసరావు, కోశాధికారిగా మహమ్మద్ ఫజల్‌తో పాటు 12 మంది సభ్యులు ఎన్నికయ్యారు. టీఎన్జీవోస్ జిల్లా కన్వీనర్ కొణిదెన శ్రీనివాస్‌తో పాటు ఎస్.జయపాల్, గుమ్మడి మల్లయ్య, విజయ్‌కుమార్, కొమరగిరి దుర్గాప్రసాద్, ప్రకాశ్‌రావు, గుంటుపల్లి శ్రీనివాస్, రమేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

సత్తుపల్లిరూరల్: మండలంలోని గౌరిగూడెం ఫీడర్‌లో శుక్రవారం ఉదయం 8:30 గంటల నుంచి 11:30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ శరత్‌బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సదాశివునిపేట సబ్‌స్టేషన్ పరిధిలోని నారాయణపురం, తుంబూరు, సదాశివునిపేట ఫీడర్‌లలోని సిద్ధారం, తుంబూరు, గౌరిగూడెం, కొత్తూరు, రేజర్ల, సర్వారాయ్ ఫీడర్‌లలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని.. వినియోగదారులు సహకరించాలని తెలిపారు.

ముగిసిన చండీహోమం

సత్తుపల్లిరూరల్: మండలంలోని బుగ్గపాడు శ్రీకనకదుర్గాదేవి అమ్మవారి ఆలయంలో రెండురోజుల పాటు నిర్వహించిన చండీహోమ పూజలు, అమ్మవారికి సహస్రనామ కుంకుమ పూజలు గురువారంతో ముగిశాయి. ఈ పూజల్లో బుగ్గపాడు, సత్తుపల్లి, నాగుపల్లి చుట్టుపక్కల నుంచి పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు. అనంతరం భవాని మాలధారణ భక్తులకు అన్నదానం నిర్వహించారు.

పరామర్శ..

కారేపల్లి: మండలంలోని భాగ్యనగ ర్‌తండా గ్రామం వద్ద ఇటీవల జరిగిన ప్రమాదంలో గుట్టకిందిగుంపు గ్రామానికి చెందిన ఉండం సూర్యనారాయణ – సుగుణ దంపతులు మృతి చెందారు. వీరి కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు ధరావత్ వినోద్, భీముడు, షబ్బీర్, జానీ, గౌస్‌పాషా, ఉండం రాఘవులు, లక్ష్మీనర్సు, ఉండం ఈశ్వరీబాయి గురువారం పరామర్శించి రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. అలాగే, సీపీఎం, సీఐటీయూ నాయకులు కె.నాగేశ్వరరావు, కె.నరేందర్, కేలోతు రవి, ముక్కా సీతారాములు, కట్ట రమేష్ కూడా పరామర్శించారు.

అంబరాన్నంటిన 'సద్దుల' సంబరం



తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకల్లో భాగంగా చివరిరోజు గురువారం మహిళలు సద్దుల బతుకమ్మ ఆడారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి గౌరమ్మను ప్రతిష్ఠించారు. సాయంత్రం దేవాలయాలు, కూడళ్లకు బతుకమ్మలను తీసుకొచ్చి వాటి చుట్టూ తిరుగుతూ బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో..., ఒక్కేసి వెలగ పండే గౌరమ్మ.. దూరాన దోర పండే గౌరమ్మ.. అంటూ ఆడిపాడారు. అనంతరం బతుకమ్మలను సమీపంలోని చెరువులు, వాగుల్లో నిమజ్జనం చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



మధిర: బతుకమ్మ వేడుకల్లో కోలాటమాడుతున్న మహిళలు



పెనుబల్లి: ఆర్యవైశ్య కల్యాణ మండపం వద్ద ఎమ్మెల్యే రాగమయి, మహిళలు



కొణిజర్ల: తనికెళ్లలో..



కారేపల్లి: బతుకమ్మతో వస్తున్న యువతి



కల్లూరు: లక్కినేని వారి వీధిలో..



ఎర్రుపాలెం: భీమవరంలో..



వేంసూరు: సత్యనారాయణపురంలో..



ఎర్రుపాలెం: భీమవరంలో బతుకమ్మ ఆడుతున్న అంగన్‌వాడీ టీచర్లు



కొణిజర్ల రామాలయం సెంటర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



ఎర్రుపాలెంలోని శివాలయం ప్రాంగణంలో..



తనికెళ్లలో..



కొణిజర్ల బీసీ కాలనీలో..

చిరువ్యాపారులకు అండగా నిలుస్తా..



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాందాస్‌నాయక్

వైరా: వైరాలోని ప్రధాన రహదారుల వెంట దుకాణాలు ఏర్పాటుచేసుకున్న చిరు వ్యాపారులకు అండగా నిలుస్తానని ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ తెలిపారు. క్యాంపు కార్యాలయంలో గురువారం రాత్రి ఆయన చిరువ్యాపారులతో సమావేశమయ్యారు. ప్రధాన రహదారుల వెంట దుకాణాలను గతంలో కూల్చివేయగా కొందరు తాత్కాలిక షెడ్లు ఏర్పాటుచేసుకున్నారని చెప్పారు. వీటిని తొలగిస్తే కాంప్లెక్స్ కట్టిస్తామని.. తద్వారా చిరువ్యాపారులకు భరోసాగా ఉండడమే కాక మున్సిపాలిటీకి ఆదాయం వస్తుందన్నారు. కొందరు కోర్టు నుంచి స్టే తీసుకురావడంతో కాంప్లెక్స్ నిర్మాణం సాధ్యం కానందున అందరూ సహకరించాలని సూచించారు. మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, కాంగ్రెస్ జిల్లా, మండల అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, శీలం వెంకటనర్సిరెడ్డి, నాయకులు కట్ల రంగారావు, మిట్టపల్లి నాగి, దార్నా రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఒకే గ్రామం నుంచి ఐదుగురికి ప్రభుత్వ కొలువులు



భరత్ నవ్య శివప్రసాద్ ఉపేందర్ రాణి

వైరారూరల్: మండలంలోని కేజీ సిరిపురం గ్రామానికి చెందిన ఐదుగురు యువతి, యువకులు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన డీఎస్సీ ఫలితాల్లో నలుగురు ఎస్జీటీలుగా ఒకరు భాషా పండితులుగా ఉద్యోగాలు సాధించారు. ఇనపనూరి ఉపేంద్ర, కొత్తపల్లి శివ ప్రసాద్, పూర్ణకంటి రాణి, కంభంపాటి నవ్య ఎస్జీటీలుగా ఉద్యోగాలు సాధించగా ఐనాల భరత్ తెలుగు భాష పండింట్‌గా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసి వారిని అభినందించారు.

ఎస్జీటీగా ఎంపికైన ఆర్ఎంపీ కుమార్తె



షేక్ రిజ్వానా

కారేపల్లి: కారేపల్లికి చెందిన ఆర్ఎంపీ షేక్ సర్దార్ కుమార్తె షేక్ రిజ్వానా డీఎస్సీ ఫలితాల్లో ఎస్జీటీ – తెలుగు విభాగం నుంచి ఉద్యోగానికి ఎంపికైంది. జిల్లా స్థాయిలో 74, బీసీ–ఈ కేటగిరీలో ఆమె మూడో ర్యాంకు సాధించింది. రిజ్వానా తల్లి షేక్ నస్రీన్ సింగరేణి మాజీ వార్డు సభ్యురాలు. ఈసందర్భంగా రిజ్వానాను పలువురు అభినందించారు.

అర్హులకు ఇళ్లు, స్థలాలు ఇవ్వాలి

బోనకల్: ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో పంచాయతీ కార్యదర్శులు నిష్పక్షపాతంగా అర్హులైన పేదలను ఎంపిక చేయాలని సీపీఐ సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనంద్‌రావు తెలిపారు. ఈమేరకు సీపీఐ ఆధ్వర్యంలో ఎంపీడీఓ ఎంపీడీఓ మిట్టపల్లి రవికుమార్‌కు వినతిపత్రం అందించారు. అదే విధంగా ఇళ్లస్థలాలు, రేషన్‌కార్డులు తక్షణమే ఇవ్వాలని తహసీల్దార్ పున్నం చందర్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు జక్కుల రామారావు, ఆకెన పవన్, పూర్ణచందర్‌రావు, జయరాజు, బాస్కర్‌రావు పాల్గొన్నారు.

ఐఎన్‌టీయూసీలోకి భగీరథ స్కీం కార్మికులు



ఐఎన్‌టీయూసీలో చేరిన వారికి కండువా కప్పుతున్న సుధాకర్‌రెడ్డి

ఎర్రుపాలెం: మండలంలోని రాజులదేవరపాడు గ్రామంలో గురువారం బీఆర్ఎస్, సీఐటీయూ సంఘాల్లో పని చేస్తున్న మిషన్ భగీరథ స్కీం కార్మికులు మారాబత్తుల వెంకటేశ్వర్లు, దూదిగం వెంకటకృష్ణ, బలుసుపాటి అబ్రహం, గుంటి శ్రీనివాసరావు, తదితరులు కాంగ్రెస్ మండలాధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ అనుబంధ సంఘం ఐఎన్‌టీయూసీలోకి చేరారు. సంఘంలోకి చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు వేల్పుల అనంతరాములు, మండల కమిటీ అధ్యక్షుడు నంద్రు ఆనందరావు, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు నర్సింహారావు, శ్రీనివాస రెడ్డి, వెంకట కృష్ణారావు, పూర్ణచంద్రారెడ్డి, నాయకులు తదితరులున్నారు.

బీజేపీ వ్యతిరేక శక్తులు ఐక్యం కావాలి



మాట్లాడుతున్న నున్నా నాగేశ్వరరావు

ముదిగొండ: బీజేపీ వ్యతిరేక శక్తులన్నీ ఐక్యం కావాలని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. గురువారం ముదిగొండలోని మచ్చా వీరయ్య భవనంలో రవికుమార్ అధ్యక్షతన జరిగిన మండల సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రజల మధ్య అంతరాలు సృష్టించి ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తుందన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో సీపీఎం రాష్ట్ర నాయకుడు పొన్నం వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు బండి రమేష్, చింతలచెరువు కోటేశ్వరరావు, బండి పద్మ, వాసిరెడ్డి వరప్రసాద్, మండల నాయకులు పురుషోత్తం, కాల్యాణ్, భద్రయ్య, కందిమళ్ల తిరుపతిరావు, మరికంటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కొణిజర్ల: మండలంలోని తనికెళ్లలో గురువారం నిర్వహించిన గ్రామశాఖ సమావేశంలో సీపీఎం జిల్లా నాయకుడు తాళ్లపల్లి కృష్ణ పాల్గొని మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారంలో పాలక ప్రభుత్వాలు విఫలమాయ్యయన్నారు. భవిష్యత్‌లో ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్ద దిక్కుగా ఎర్రజెండాలే ఉంటాయన్నారు. అనంతరం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శిగా అన్నారపు వెంకటేశ్వర్లును రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నాయకులు నారాయణ, ప్రభాకర్, తిలకం, వెంకయ్య, ప్రసాద్, రామారావు, సత్యావతి, ఉస్మాన్, మంగమ్మ, సైదాబీ, సీతారావమ్మ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సాయి మందిరంలో అన్నదానం..



అన్నదానం చేస్తున్న రాజశేఖర్

వైరా: వైరాలోని శిరిడి సాయి బాబా మందిరంలో దేవి నవరాత్రి ఉత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించగా దుర్గాదేవి అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. అర్చకులు బ్రహ్మజీ రంగుబట్ల ప్రసాద్ శర్మ దుర్గామాతకు కుంకుమ పూజలు, గోపూజ, శివునికి అభిషేకం, హోమం జరిపారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ ప్రారంభించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సాయినాథుడికి ప్రత్యేక పూజలు



రాజీవ్‌నగర్ సాయి మందిరంలో..

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లి పట్టణంలోని రాజీవ్ నగర్ శ్రీవిజయసాయి ధ్యానమందిరంలో గురువారం సాయినాథుడికి విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరిగూడెం గ్రామానికి చెందిన దేవగిరి అక్కిరెడ్డి, అరుణ, నడికుదురు భద్రయ్య, కృష్ణవేణి దంపతులు భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మందపాటి ముత్తారెడ్డి, వనమారెడ్డి నాగిరెడ్డి, మందపాటి శారద, ఏరువా సత్యనారాయణరెడ్డి, కె.సాంబశివరెడ్డి, వీరిశెట్టి సురేష్ పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత



లబ్ధిదారుడికి చెక్కు అందిస్తున్న వెంకటేశ్వర్లు

చింతకాని: మండలంలోని తిరుమలాపురం గ్రామానికి చెందిన లబ్ధిదారుడు రెడ్డిబోయిన హనుమంతురావుకు గురువారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు సీఎం సహాయనిధి చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనారోగ్యంతో బాధపడుతున్న హనుమంతురావుకు వైద్య ఖర్చుల నిమిత్తం డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క సిఫార్సుతో మంజూరైన రూ.60 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కు అందిచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బండి వీరయ్య, సైదులు, గోదా రవీంద్ర, మడిపల్లి రామకృష్ణ, నాయుడు వీరభద్ర, బండి నాగేశ్వరరావు, భూషయ్య, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి



మిషన్ భగీరథ హెడ్‌వర్క్ వద్ద సమ్మె చేస్తున్న కార్మికులు

వైరా: పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ మిషన్ భగీరథ కార్మికులు గురువారం సమ్మె చేపట్టారు. మూడు నెలలుగా వేతనాలు రాకపోవడంతో పండుగ వేళ ఇబ్బంది పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రిజర్వాయర్ వద్ద ఉన్న మిషన్ భగీరథ హెడ్‌వర్క్‌ను నిలిపివేశారు. దాంతో 12 మండలాలకు తాగునీటి సరఫరా నిలిచిపోయింది. అనంతరం మిషన్ భగీరథ జేఏసీ రాష్ట్ర నాయకుడు మద్దెల రవి మాట్లాడుతూ.. జిల్లాలో 600 మంది కార్మికులు వేతనాలు రాక ఇబ్బందులు పడుతున్నారని.. తక్షణమే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. టీఆర్ఎస్ కార్మిక సంఘం నాయకులు రేపాకుల శ్రీనివాస్, ఉబ్బన వేణుబాబు, నారాయణ తదితర కార్మికులు పాల్గొన్నారు.

కొణిజర్లకు చేరిన ప్రజాయాత్ర



మాట్లాడుతున్న న్యాయవాది సాధిక్ అలీ

కొణిజర్ల: సాధిక్ ఫౌండేషన్ హైదరాబాద్ వారిచే భూసమస్యలపై నిర్వహిస్తున్న ప్రజాయాత్ర గురువారం కొణిజర్ల మండలానికి చేరుకుంది. ఈ సందర్భంగా మండలంలోని చిన్నగోపతి, పెద్దగోపతి గ్రామాల్లో భూ సమస్యలపై అవగాహన సదస్సు నిర్వహించారు. సాధిక్ ఫౌండేషన్ చైర్మన్ హైకోర్టు న్యాయవాది సాధిక్ అలీ మాట్లాడుతూ.. ధరణి స్థానంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న భూమాత చట్టం ప్రజలకు చాలా రకాలుగా న్యాయం చేస్తుందన్నారు. ప్రజా అభిప్రాయాలు తీసుకుని ప్రభుత్వం చట్టాల్లో మార్పులు చేయాలన్నారు. అక్టోబర్ 2న గాంధీ జయంతి రోజు ప్రారంభమైన ఈ యాత్ర 14న చేవెళ్లలో ముగుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ఫర్ సోషల్ జస్టిస్ బాధ్యులు అబ్దుల్ రహమాన్, నాగలక్ష్మి, భూక్యా మణి, స్థానిక రైతు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

దుర్గాదేవిగా అమ్మవారు

శ్రీదేవీనవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం శ్రీదుర్గాదేవిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. స్థానిక ఆలయాల్లోని అమ్మవార్ల విగ్రహాలకు ఎనిమిదో రోజు అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పలుచోట్ల అన్నదానం చేశారు. అమ్మవారికి ఇష్టమైన చక్కెర పాయసం, పులిహోర నైవేద్యంగా సమర్పించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

– సాక్షి నెట్‌వర్క్



కొణిజర్ల: అనంతారంలో..



ఎర్రుపాలెం: పెగళ్లపాడులో..



వైరారూరల్: దుర్గాదేవి అవతారంలో..



చింతకాని: నాగులవంచలో..



కల్లూరురూరల్‌లో..



తల్లాడ: రంగంబంజరలో పూజలు చేస్తున్న మట్టా దయానంద్, తదితరులు



ముదిగొండలోని చెన్నకేశవస్వామి ఆలయంలో అన్నదానం చేస్తున్న దృశ్యం



సత్తుపల్లిటౌన్: దుర్గాదేవిగా అమ్మవారు



సత్తుపల్లిరూరల్‌లో..